వుదయం

ఆదివారం, నవంబర్ 23 , 2025

# జగిత్యాల నుండి శబరిమలకు ప్రత్యేక రైలు నడిపించండి

## -దక్షిణ మధ్య రైల్వే అధికారులను కోరిన ముకేశ్ కన్నా



జగిత్యాల నవంబర్ 21 (వుదయం ప్రతినిధి) ప్రతి ఏటా జగిత్యాల జిల్లా నుంచి అయ్యప్ప మాల ధరించే భక్తులు పెరుగుతున్న నేపథ్యంలో జగిత్యాల నుంచి శబరిమలకు ప్రత్యేక రైలు నడిపించాలని కాంగ్రెస్ సేవాదల్ రాష్ట్ర కార్యదర్శి బోగోజీ ముకేశ్ కన్నా కోరారు శుక్రవారం లింగంపేట లోని రైల్వే అధికారుల ద్వారా దక్షిణ మధ్య రైల్వే అధికారులకు ముకేశ్ కన్నా వినతిపత్రం పంపించారు ఈ సందర్భంగా ముకేశ్ కన్నా మాట్లాడుతూ నాందేడ్ వయా జగిత్యాల - కరీంనగర్ నుంచి శబరిమల వరకు అయ్యప్ప స్వాముల ప్రయాణం కోసం ప్రత్యేక రైలు అవసరమని ముకేశ్ అన్నారు ప్రతి ఏటా అయ్యప్ప మాల వేసుకొనే భక్తులు పెరుగుతున్నారన్నారు ప్రైవేట్ వాహనాల్లో అయ్యప్ప దర్శనానికి వెళ్లే ఎందరో భక్తులు ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి దర్శనానికి పోతున్నారన్నారు కొన్ని సందర్భాలలో ప్రైవేట్ వాహనాల్లో వెళ్లే భక్తులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు ఇలాంటి నేపథ్యంలో ప్రత్యేక రైలు సౌకర్యం కల్పిస్తే భక్తులు తమ దర్శనాలను పూర్తి చేసి మొక్కులు చెల్లించి భద్రంగా ఇంటికి చేరుకొంటారని ముకేశ్ కన్నా రైల్వే అధికారులకు సూచిస్తూ విన్నపాన్ని పంపారు

# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల అందజేత

## -ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



మెట్ పల్లి నవంబర్ 22 (వుదయం విలేఖరి) మెట్పల్లి ఎంపీడీవో కార్యాలయంలో మెట్పల్లి పట్టణ మెట్పల్లి మండలానికి చెందిన 63 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోటాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంత్రం ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మంజూరైన లబ్ధిదారుల నుండి కొందరు డబ్బులు వస్తువులు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఎవరైనా డబ్బులు అడిగితే నిలదీయాలని రోకలిబండతో కొట్టండని నేను జైలుకు వెళ్తానని ఎమ్మెల్యే సంజయ్ అన్నారు డబ్బులు అడిగితే నేరుగా కాల్ చేయాలని సంజయ్ కుమార్ సూచించారు నిరుపేదల సొద్దెనిమిటికల సహకారం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇలాంటి పథకంలో దళారులు డబ్బులు అడగడం ఆందోళన కలిగిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తోపాటు వివిధ శాఖల అధికారులు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి...

- సూరమ్మ చెరువు కుడి ఎడమ కాలవల నిర్మాణానికి సహకరించాలి
- రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- తాండ్రియాల గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ



కోరుట్ల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు శనివారం కథలాపూర్ మండలం గంబీర్ పూర్ గ్రామంలో రజక సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విచ్చేసి విగ్రహావిష్కరణ చేపట్టారు అనంతరం తాండ్రియాల గ్రామంలో కథలాపూర్ మండల పరిధిలోని అర్హులైన 40 మంది లబ్ధిదారులకు 40 లక్షల విలువైన కల్యాణ లక్ష్మి చెక్కులను 18 లక్షల 32 వేల విలువ గల 52 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధి దారులకు పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు ఉచిత బస్సు సౌకర్యం ద్వారా సుమారు ఇప్పటి వరకు 200 కోట్లు ఉచిత ప్రయాణలు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీ గెలుపు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రజల అండగా ఉన్నారనడానికి నిదర్శనం అన్నారు ఉప ఎన్నికల్లో పోలైన ఓట్లలో 50 శాతం ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి వచ్చాయని తెలిపారు కథలాపూర్ మండలాన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు గంబీర్ పూర్ తాండ్రియల చెరువులు మత్తడి తెగిపోతే వెంటనే మరమ్మతులు చేపించడం జరిగిందన్నారు

మన ప్రాంత ప్రజల చిరకాల కోరిక కలికోట సూరమ్మ చేరవు ప్రాజెక్ట్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని తెలిపారు గత ప్రభుత్వం ఎన్ని సార్లు మొత్తుకున్నా కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు ఆనాడు ప్రతిపక్ష నేతగా సూరమ్మచెరువు కోసం సుమారు 37 సార్లు ధర్నాలు చేసినట్లు గుర్తు చేసుకున్నారు మీ ఆశీర్వాదం వల్ల గెలిచిన మీ బిడ్డగా సూరమ్మ చెరువు పనులు ప్రారంభం అయ్యాయని తెలిపారు రాష్ట్రంలో మొదటి ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టుల్లో కలికోట సూరమ్మ చేరవు నిర్మాణం కోసం మొదటి బడ్జెట్ లో 327 కోట్ల నిధులు కేటాయించామని తెలిపారు 45 కోట్లుతో కుడి ఎడమ కాలవ నిర్మాణం కోసం నిధులు మంజూరు అయి జిల్లా కలెక్టర్ ఖాతల్లో జమ అయ్యాయని రైతులు పనులకు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు కథలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి వైస్ చైర్పర్సన్ పులి శిరీష హరిప్రసాద్ వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు కళ్యాణ లక్ష్మి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జగిత్యాల నియోజకవర్గం పరిధిలోని పొలాస కండ్లపల్లి చలిగల్ మూత చెరువుల మరమ్మత్తులకు నిధులు కేటాయించాలని కోరారు జగిత్యాల పట్టణంలో గీతా విద్యాలయం స్కూల్ లీజు 50 సంవత్సరాలు పూర్తయిందని పాఠశాల హాస్టల్ ఉన్నందున లీజ్ ప్రొడగించాలని కోరారు చలిగల్ వాలాంతరి లో ఇంటిగ్రేటెడ్ స్కూలుకు 25 ఎకరాలు మినీ స్టేడియం కోసం పది ఎకరాలు కేంద్రీయ విద్యాలయం కోసం ఐదు ఎకరాలు కేటాయించాలని కోరారు ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడి అతి త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపినట్లు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తెలియజేశారు

# తాళ్లచెరువు ఫిల్టర్ బెడ్ పరిశీలన

## అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) బి రాజా గౌడ్



కోరుట్ల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండల కేంద్రంలో గల తాళ్లచెరువు ఫిల్టర్ బడును శనివారం సందర్శించిన అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) బి రాజా గౌడ్ కోరుట్ల పట్టణంలో పట్టణ ప్రజలకు సకాలంలో నీరు అందించాలని ఫిల్టర్ బెడ్ ను నీరు యొక్క స్వచ్ఛతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ బి రాజా గౌడ్ తో పాటు కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ మున్సిపల్ అధికారులు సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మూడు లక్షల రూపాయల ఎల్ఓసి అందజేత

## ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



జగిత్యాల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) బీర్పూర్ మండలం తుంగూరు గ్రామానికి చెందిన ఉయ్యాల సుజాత అనారోగ్యంతో బాధపడుతూ నరాల సంబంధిత వైద్య చికిత్స చేసుకోలేని ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఉండగా ఇట్టి విషయాన్ని రంగంపేట నాయకులు డ్రైవర్ శేఖర్ జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ముఖ్యమంత్రి సహాయ ద్వారా నిమ్స్ లో శస్త్ర చికిత్స నిమిత్తం 3 లక్షల రూపాయల ఎల్ఓసిని శనివారం సుజాతకు హైదరాబాదులో అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ఎల్ఓసి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ కు సుజాత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు

# చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ...

## -ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



కోరుట్ల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం గంభీర్ పూర్ గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమం చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీనివాస్ విచ్చేసి చాకలి ఐలమ్మ విగ్రహానికి విగ్రహావిష్కరణ చేపట్టి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ 1985 సెప్టెంబర్ 26 నా వరంగల్ జిల్లా కిష్టాపురం లో జన్మించారు చిన్నతనంలోనే పాలకుర్తి కి చెందిన నరసయ్యతో వివాహం జరిగింది చాకలి ఐలమ్మ ఆనాడు పేద ప్రజలకు అండగా నిలిచి బడుగు బలహీన వర్గాల కోసం అనేక పోరాటాలు చేసిందని తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆలోచన విధానం ప్రకారం ముందుకు పోతుందని అందులో భాగంగా కోటి లోని ఉమెన్స్ కాలేజీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం జరిగిందని తెలిపారు ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ కోసం పోరాటం చేసిన వారికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సమోచిత గౌరవం ఇస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఎమ్మెల్యే ఆదే శ్రీనివాస్ తో పాటు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితీ నాగరాజు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి వైస్ చైర్పర్సన్ పోలీస్ శిరీష హరిప్రసాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి అవకాశాల పేరిట మోసం

- ♦ నిందితుడి అరెస్ట్...
- ♦ వివరాలు వెల్లడించిన డిఎస్పి రఘు చందర్
- ♦ నిందితుడు ఏపీలోని కాకినాడకు చెందిన ఎడ్విన్



జగిత్యాల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) గల్ఫ్ దేశాల్లో ఉపాధి కల్పిస్తానని మోసం చేసిన ఓ మోసగాన్ని జిల్లా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు ఈ మేరకు శనివారం జగిత్యాల రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జగిత్యాల డిఎస్పి రఘు చందర్ వివరాలను వెల్లడించారు ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడకు చెందిన కెవిన్ ఎడ్విన్ దుబాయ్ లో ఉద్యోగం ఇప్పిస్తానని అమాయకులైన నిరుద్యోగులను మోసం చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ క్రమంలో ఎడ్విన్ మాయ మాటలు నమ్మి జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలానికి చెందిన వ్యక్తి మోసపోయాడన్నారు తాను మోసపోయానని పోలీసులకు ఫిర్యాదు చేయగా జిల్లా పోలీసులు రంగంలోకి దిగి నిందితుడిని పట్టుకున్నట్లు వెల్లడించారు అతని విచారించి నిందితుని బ్యాంకు అకౌంట్లు క్రెడిట్ డెబిట్ కార్డులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు పోలీస్ విచారణలో గతంలో ఎడ్విన్ కూడా కొందరి మాయగాల్ల చేతిలో మోసపోయినట్లు తెలిసిందన్నారు తాను ఇదే తరహాలో మోస పోయి గల్ఫ్ దేశాల్లో ఉద్యోగ అవకాశాల పేరిట గల్ఫ్ ఆశావాహులను మోసం చేస్తున్నట్లు డీఎస్పీ రఘు చందర్ పేర్కొన్నారు ఈ సమావేశంలో రూరల్ సీఐ ఎస్ ఐ లు సివిల్ పోలీస్ ఇంటలిజెన్స్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కోరుట్లలో యూనిట్ మార్చ్ కార్యక్రమం...

- ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి
- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్
- అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) బి రాజా గౌడ్





కోరుట్ల నవంబర్ 21 (వుదయం ప్రతినిధి) భారతదేశ మొట్టమొదటి హెూం మంత్రిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉండేవారిని ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు కోరుట్ల పట్టణంలో నిర్వహించిన యూనిట్ మార్చ్ ఏక్ భారత్ ఆత్మ నిర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జిల్లా అదనపు కాంట్రాక్టర్ (స్థానిక సంస్థల) బి రాజా గౌడ్ తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత 500 కు పైగా సంస్థానాలు ఉండేవాడిని వాటిని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఏకం చేసిన విషయాన్ని గుర్తు చేశారు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహిస్తున్నాయని గుర్తు చేశారు సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పట్టణానికి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు అనంతరం ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ దేశ ఐక్యత సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆలోచన ప్రాముఖ్యత యువత దేశ నిర్మాణంలో తీసుకోవాల్సిన బాధ్యతలను వివరించారు విద్యతో పాటు క్రమశిక్షణ సమాజ సేవ దేశభక్తి వంటి విలువలను జీవితంలో అలవర్చుకోవాలని సూచించారు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి యువతకు ఎమ్మెల్యే సంజయ్ శుభాకాంక్షలు తెలిపారు యువత చైతన్యం దేశ అభివృద్ధికి శక్తి అని అన్నారు అనంతరం అదన కలెక్టర్ (లోకల్ బాడీ) బి రాజా గౌడ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 31 అక్టోబర్ 1875 గుజరాత్ లోని నాడీయాడ్ లో జన్మించారని స్వాతంత్రం అనంతరం ఆయన 565 సంస్థానాలను భారత సమాఖ్యలో విలీనం చేసి దేశ సమైక్యతకు అద్భుతమైన కృషి చేశారన్నారు భారత జాతీయ కాంగ్రెస్ సీనియర్ నాయకులుగా స్వాతంత్ర పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించాలని ఆయన భారత గణతంత్ర స్థాపన సభ్యులు భారతదేశం యొక్క మొట్టమొదటి ఉప ప్రధాని హెూం మంత్రిగా 1947 నుండి 1950 వరకు పని చేశారని బర్డోలి సత్యగ్రహం ఆయన చూపిన నాయకత్వ లక్షణాలను మహాత్మా గాంధీ ఆయనకు సర్దార్ అనే బిరుదులు ఇచ్చారని దీనికి అర్థం అధిపతి అని అన్నారు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) బి రాజాగౌడ్ కోరుట్ల మండల తాహసిల్దార్ కృష్ణ చైతన్య బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు బీజేపీ సీనియర్ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు కార్యక్రమం కన్వీనర్ పెల్లి శ్రీనివాస్ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ పార్లమెంటు కో కన్వీనర్ గుంటుక సదాశివ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేణి మహేష్ గుగ్గిల తుకారం ధ్వనికర నవీన్ మాజీ కౌన్సిలర్లు మాదవేణి నరేష్ పెండం గణేష్ పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపల్లి సాగర్ ఎర్ర రాజేందర్ ఉపాధ్యక్షులు కంఠం ఉదయ్ మ్యాకల గణేష్ కిషన్ మోర్చా అధ్యక్షులు ఎల్లాల నారాయణరెడ్డి సీనియర్ నాయకులు ఇందూరి సత్యం ఇందూరి తిరుమల వాసు పోతుగంటి శ్రీనివాస్ చిరుమళ్ళ ధనుంజయ్ రాచమడుగు శ్రీనివాసరావు చెట్పల్లి ఓం ప్రకాష్ జక్కుల ప్రవీణ్ ఒల్లోజి నగేష్ ఉప్పులూరి రాఘవులు రాజారపు సత్యనారాయణ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాగడ మహేష్ భారతీయ జనతా యువమోర్చా కోరుట్ల పట్టణ అధ్యక్షులు కళాల సాయిచంద్ గోనెల రాజశేఖర్ మరి పెల్లి నవీన్ గుండేటి సాయి దమ్మ సంతోష్ ఎడమనపెల్లి సాయి ఆడేపు ప్రణయ్ భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ నాయకులు ఫహీం వివిధ కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు వెటర్నరీ కళాశాల డాక్టర్లు విద్యార్థులు వివిధ పార్టీల వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలి...

## - ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి డిమాండ్



మెట్ పల్లి నవంబర్ 22 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఇట్టి సమావేశంలో ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ మూతపడ్డ ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తెరిపించకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ రైతులను మోసం చేస్తుందని ఇక్కడ చేరుకు రైతులు 100 కిలోమీటర్ల దూరంలోని కామారెడ్డి గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ కి చేరుకుని పంపిస్తున్నారని తద్వారా రవాణా భారం రైతులపై పడుతుందని తెలియజేశారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని ఫ్యాక్టరీ తెరిపించే వరకు రవాణా భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా వరంగల్ రైతు డిక్లరేషన్ సమయంలో చేరుకు రైతులకు ఇచ్చిన హామీ మేరకు 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు దేశంలోనే నరేంద్ర మోడీ నాయకత్వంలో వివిధ రాష్ట్రాల్లో మూతపడ్డ దాదాపు 200 షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించడం జరిగిందని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం వల్ల చేతకాకుంటే కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాసినట్లయితే మూతపడ్డ మూడు షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించే బాధ్యత బిజెపి తీసుకుంటుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ బిజెపి మెట్పల్లి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధనియాల నవీన్ పార్లమెంటు కో కన్వీనర్ గుంటుక సదాశివ్ బిజెపి జిల్లా కార్యదర్శి పీసు రాజేందర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు తుకారాం గౌడ్ ఇల్లెందుల శ్రీనివాస్ పట్టణ ప్రధాన కార్యదర్శులు సుంకేటి విజయ్ బొడ్ల ఆనంద్ ఎర్ర రాజేందర్ చెట్లపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## గౌరవెల్లి పూర్తికి అడ్డంకులు తొలగుతున్నాయ్‌హుస్నాబాద్ ప్రాంతానికి గోదావరి జలాలు ఇచ్చే బాధ్యత నాదే మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్ (వుదయం )నవంబర్ 22?హుస్నాబాద్, నియోజకవర్గ రైతాంగానికి శాశ్వత సాగునీరు అందించే గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తికి ఉన్న అడ్డంకులు తొలగుతున్నాయని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శనివారం జలసౌధలో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ప్రాజెక్టు పురోగతిపై సమీక్ష నిర్వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.?నిధులు మంజూరుకు అంగీకారంగౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి లీగల్ సమస్యను సుప్రీంకోర్టు ఇటీవల పరిష్కరించడంతో కీలక అడ్డంకి తొలగిందని మంత్రి పొన్నం తెలిపారు. ప్రాజెక్టులో నీరు నింపడానికి, కాలువల తవ్వకానికి, భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయడానికి అవసరమైన నిధులు తక్షణమే మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి అంగీకరించారని వెల్లడించారు.?55 ఎకరాల ఆర్ అండ్ ఆర్ సమస్యపై హామీపనులు వేగవంతం చేసినప్పటికీ, 55 ఎకరాలకు సంబంధించిన పునరావాసం (ఆర్ అండ్ ఆర్) సమస్య పెండింగ్‌లో ఉందని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు పొన్నం ప్రభాకర్ వివరించారు. బాధితులను ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పరిచయం చేయగా, వారి సమస్యను త్వరగా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు.?రైతులు సహకరించాలిగౌరవెల్లికి సంబంధించిన అన్ని అడ్డంకులూ తొలగిపోతున్నాయని, పనులు వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని మంత్రి ప్రకటించారు. కాలువల భూసేకరణ విషయంలో రైతులు మద్దతు ఇవ్వాలని, స్థానికంగా ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. బండ్ పూర్తయి, కాలువలు తవ్వినట్లయితే గ్రామ గ్రామాన గౌరవెల్లి ద్వారా గోదావరి జలాలు అందే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.?లక్ష ఎకరాలకు పైగా ఆయకట్టు ఉన్న ఈ ఎత్తైన పీఠభూమి ప్రాజెక్టును పూర్తిచేసే బాధ్యత తనదేనని మంత్రి పొన్నం ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేసినప్పటికీ, పదేళ్లుగా కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని పరోక్షంగా విమర్శించారు. ఎవరినీ నిందించకుండా, ఇచ్చిన మాట ప్రకారం ఈ ప్రాంత రైతాంగానికి నీళ్లు ఇచ్చే కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తామని ఆయన భరోసా ఇచ్చారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం ఒక్క కెమెరా 100 మందితో సమానం

### ప్రతి గ్రామంలో ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలి. హుస్నాబాద్ ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి



హుస్నాబాద్ ( వుదయం )నవంబర్ 22సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా గ్రామాల్లో నేరాలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని హుస్నాబాద్ ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కూచనపల్లి గ్రామస్థులకు సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... నేరాల అదుపునకు ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని తెలిపారు. కూచనపల్లి గ్రామంలో 7 సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్థులు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని ఆయన ఉద్ఘాటించారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు లేదా దొంగతనాలు జరిగినప్పుడు సీసీ కెమెరాలు ఉంటే, నిందితులను గుర్తించి కేసు ఛేదించడానికి చాలా తక్కువ సమయంలో సాధ్యమవుతుందని చెప్పారు. కావున, ప్రతి గ్రామంలోనూ నేరాలు లేని వాతావరణం కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడానికి ప్రజలు చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.

## ఫ్యాన్ కు ఉరివేసుకొని యువకుడు మృతి...

కోరుట్ల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆనంద్ నగర్ కు చెందిన సాంబార్ అభిరామ్ (17) స్థానిక వీఆర్వీఎం కళాశాలలో ఇంటర్మీడియట్ సెకండియర్ చదువుతున్నాడు తేదీ 25 11 2022న తన తండ్రి శ్యాంసుందర్ అయ్యప్ప దీక్ష తీసుకుని ముందు గంగ స్థానం చేయడానికి మొగిలిపేట గంగ వద్దకు తండ్రీ కొడుకు ఇద్దరు వెళ్లగా ప్రమాదవశాత్తు ఆర్టికంగాలో సాంబార్ అభిరామ్ స్నానం చేస్తున్న నీటిలో మునగగా అతని తండ్రి శ్యాంసుందర్ అభిరామును కాపాడి తర్వాత అతను నీటిలో మునిగి చనిపోయాడు దాంతో మూడు సంవత్సరాలుగా అభిరామ్ అతని తండ్రి చనిపోయాడని బాధతో ఉండేవాడని తేదీ 21 11 2025 రాత్రి 10 గంటల సమయంలో అభిరాం శైలజ సుశీల ముగ్గురు భోజనం చేసి పడుకున్నారు తేదీ 22 11 2025 ఉదయం 7 గంటలకు శైలజ లేసి చూసేసరికి పడుకున్నా రూమ్లో అభిరామ్ కనబడబోయే సరికి ఇంకో రూమ్ లోకి వెళ్దామని వెళ్ళగా గొళ్లెం వేసి ఉండగా అభిరామ్ ను ఎంత తీయమని అరిసిన తీయలేకపోయేసరికి అనుమానం వచ్చి అట్టి రూమ్ కు మరో సైడ్ నుంచి షట్టర్ తీసి చూసేసరికి లోపల పాత బెడ్ షీట్ తో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని చనిపోయాడు ఇట్టి విషయాన్ని శైలజ మేనమామ పిల్లమారపు సురేష్ కు తెలుపగావ అక్కడికి వెళ్లి చూసేసరికి అవడం బెడ్ షీట్ తో ఉరి వేసుకొని చనిపోయాడు అభిరామ్ తండ్రి శ్యాంసుందర్ తన వల్లే ప్రమాదవశాత్తు చనిపోయాడని కారణంతో అభిరామ్ అనుకుని తీవ్ర మనస్థాపానికి గురై వేసుకొని చనిపోయాడని అభిరామ్ మరణంలో ఎవరికి ఎలాంటి అనుమానం లేదని అభిరామ్ గతంలో కూడా ఒకసారి నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నించాడని మేనమామ పిల్ల మారపు సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

## ఉక్కు మనిషికి ఘన నివాళి...

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి

### ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

### అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) బి రాజా గౌడ్





జగిత్యాల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన మై భారత్ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో మినీ స్టేడియం కోరుట్లలో యూనిట్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషివల్నే ఈరోజు అఖండ భారతదేశం ఐక్యంగా ఉందని తెలిపారు మహనీయుల జీవిత చరిత్ర ప్రతి ఒక్కరు తెలుసుకొని స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు సర్దార్ పటేల్ ఆయన స్ఫూర్తితోనే కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు భారతదేశ అన్ని ఐక్యం చేసిందని తెలిపారు ప్రతి జిల్లాలోనూ పాదయాత్రలు చేపడుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ సర్దార్ పటేల్ స్వాతంత్ర సమరయోధుడిగానే కాకుండా స్వాతంత్రానంతరం సంస్థానాలు భారతదేశంలో విలీనం కావడానికి గట్టి కృషిచేసి సఫారుడైన ప్రముఖుడిగా పేరుందారని భారతదేశానికి పటేల్ చేసిన సేవలను తెలియజేశారు .

## అన్ని రంగాలలో మహిళా శక్తి అభివృద్ధి చెందాలి

### మహిళా సంఘాలకు 43800 ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

### మహిళలు వడ్డీ లేని రుణాలను పొందుకొని వ్యాపారంగా కుటుంబాలకు ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలి




సిద్దిపేట, 22 నవంబర్ (వుదయం ప్రతినిధి) మహిళలకు నాణ్యమైన చీరలను అందించాలని 800 రూపాయల విలువగల ప్రత్యేకంగా మహిళలచే ఎంపిక చేసిన డిజైన్ మరియు కలర్లతో సిరిసిల్ల లో చీరలను రూపొందించడం జరిగిందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మాత్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. శనివారం దుబ్బాక నియోజకవర్గం కేంద్రంలోని ఐడిఓసి లో దుబ్బాక శాసనసభ నియోజకవర్గ పరిధిలోని మహిళా సంఘాల మహిళలకు 43800 ఇందిరా మహిళా శక్తి చీరలను పంపించేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందజేస్తుందని, ఆ రుణాలను ఉపయోగించుకుని వ్యాపారం చేసి మీ కుటుంబాలకు అండగా నిలవాలని అన్నారు. అదే సమయంలో రుణాలను సకాలంలో చెల్లించి వ్యాపారాన్ని మరింతగా అభివృద్ధి చేసుకునేందుకు అధికంగా రుణాలను పొందాలన్నారు. అన్ని రంగాల్లో మహిళ శక్తి పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్ష అని 2004 లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పావలా వడ్డీ రుణాలను మంజూరు చేయగా ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరింత చొరవ తీసుకొని వడ్డీ లేని రుణాలను అందిస్తున్నారని అన్నారు. దుబ్బాకల మహిళ సంఘాలు 6 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను తీసుకొని ఆర్థికంగా సమృద్ధి సాధిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం 12 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి సన్న బియ్యం ప్రోగ్రాంను తీసుకువచ్చిందని అన్నారు. ఆనాడు 1970 లలో పేదల కోసం ఇందిరమ్మ ఇండ్లు మరియు పేద ప్రజలకు భూ పంపిణీ కార్యక్రమం ప్రస్తుతం అదే స్ఫూర్తితో ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 17 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్ష అని, ప్రపంచంలోనే ఎక్కడా కూడా ఇంత పెద్ద ప్రోగ్రాం లేదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల త్వరగా పూర్తిగట్ల అధికారులు చొరవ చూపాలని అన్నారు. ఇందిరమ్మ ఇల్లాలు త్వరగా నిర్మించుకుంటే ఏ నియోజకవర్గానికి మరో 3500 ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. మహిళలు ఐకెపి కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రైతులకు త్వరగా పేమెంట్ వచ్చేలా చూస్తున్నామని అంటారు. జిల్లా కలెక్టర్ కి హైమావతి మాట్లాడుతూ మహిళలు ఇంటి బాధ్యతలతో పాటు బిజినెస్, ఉద్యోగం చేస్తూ అన్ని రంగాలలో రానిస్తున్నారని ఇదే స్ఫూర్తితో ఆకాశమంత ఎత్తు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో సదానందం, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ

### భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి



సిద్దిపేట, 22 నవంబర్ (వుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం మహిళా ఉన్నతి - తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జనగాం నియోజకవర్గం జిల్లాలోని 4 మండలాలకు మహిళలకు ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ చేసిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి. జ్యోతి ప్రచోదన చేసి తెలంగాణ గేయాలపన తరవాత జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి జయదేవ్ ఆర్య ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం విశిష్టత మహిళ శక్తి ద్వారా మహిళలు చేస్తున్న కార్యక్రమాలు గూర్చి వివరించారు. జనగాం నియోజకవర్గంలో జిల్లాలోని 4 మండలాలు 22340 చీరలు పంపిణీ చేయనున్నామని తెలిపారు. ఇటీవలే పరమావధించిన తెలంగాణ జాతీయ గీతాన్ని రచించిన మద్దూరు మండలం రేవర్తి గ్రామానికి చెందిన అందెశ్రీ స్మరిస్తూ నిమిషం పాటు మౌనం పాటించారు. 119 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించే ప్రజలు మనల్ని దీవిస్తారు. మహిళలు చాలా శక్తి వంతులు, వారికి బాధ్యతలు చాలా ఎక్కువ. కోటి మంది మహిళలను కోటీశ్వరాలులనుచేయలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి మహిళా శక్తి ద్వారా క్యాంటీన్, ఐ కె పి సెంటర్, బస్సులు, ఇతరత్ర పథకాలను చేపట్టారు. మీరు ఆర్థికంగా బలవంతులు ఐతే రాష్టం కూడా ఆర్తిక పురోబివృద్ధి సాధిస్తుందనీ ముఖ్యమంత్రి బలంగా నమ్ముతారు. సన్నబియ్యం, 200 యూనిట్ ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు మేలు చేసేవే అన్నారు. మహిళలకు ఎన్ని కోరికలు ఉన్నా కూడా ఆర్థిక పరిస్థితి లు చూసుకుంటూ ఒక్కొక్కటిగా నెరవేర్చుకోవాలని తెలిపారు. ఆసుపత్రిలో డయాలసిస్ యూనిట్ మంజూరు కావాలని స్థానికులు చాలా మంది అడుగుతున్నారు. డయాలసిస్ కోసం సిద్దిపేట కి వెళ్లకుండా ఇక్కడే ఆసుపత్రిలో పెట్టెల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు అంటేనే ఒక శక్తి అని వాళ్ళ శక్తి వారికి తెలీదు. పూర్వం నుండి ఎవరో ఒకరు చెప్పింది చేయడమే. మహిళలే ఏదైనా చేయగలుగుతారు అని పొదుపు సంఘాలు లో చేరి ఉద్యోగాలు, వ్యాపార రంగంలో రాణిస్తున్నారు. మహిళలు మానసికంగా శక్తి వంతులు పొదుపును మంచి ప్రయోజనాలు ఉపయోగించాలని వర్తక వ్యాపార రంగంలో ఉన్నతంగా ఆలోచించి ధైర్యంగా నిలబడాలని సూచించారు. కుటుంబానికి చూసుకుంటూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల అందజేత...

### ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మల్లాపూర్ మండలానికి చెందిన 33 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోటాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు వివిధ శాఖల అధికారులు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## చిట్టాపూర్ గ్రామంలో పెద్ద చెరువులో చేపలు విడుదల

### రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, పరిశ్రమలు, గనుల, భూ గర్భశాస్త్ర శాఖ మాత్యులు జీ. వివేక్ వెంకట స్వామి



సిద్దిపేట, 22 నవంబర్ (వుదయం ప్రతినిధి)శనివారం దుబ్బాక మండలం లోని చిట్టాపూర్ గ్రామంలోనీ పెద్ద చెరువులో చేపల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, పరిశ్రమలు, గనుల, భూ గర్భశాస్త్ర శాఖ మాత్యులు జీ. వివేక్ వెంకట స్వామి. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ మా ప్రభుత్వం ఫిష్ ప్రొడక్షన్ స్టార్ట్ చెయ్యడానికి మత్స్య అభివృద్ధి మరియు స్టేట్ సెక్టార్ పథకం ద్వారా కృషి చేస్తుందని అన్నారు. 100 శాతం రాయితీ పైన చిట్టాపూర్ పెద్ద చెరువులో 2 లక్షల 20వేల పలు రకాల చేపపిల్లలు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. మల్లన్న సాగర్ వద్ద 53 ఎకరాల ఫిష్ పాండ్ పెట్టేలాగా మత్స్య శాఖ శాఖ మంత్రితో మాట్లాడి తప్పకుండా సాంక్షన్ చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె హైమావతి, జిల్లా మత్స్య శాఖ అధికారి మల్లేశం, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అదనపల్లి ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన శేషాద్రిని రెడ్డి...

### జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చని అందించిన అదరపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి



జగిత్యాల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అదనపు ఎస్పీగా శనివారం బాధ్యతలు స్వీకరించిన శేషాద్రిని రెడ్డి స్వీకరించారు అనంతరం జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసిన అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి

## భవన ఇతర నిర్మాణ కార్మికులకు అవగాహన సదస్సు...

జగిత్యాల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) తెలంగాణ కమీషనర్ ఆఫ్ లేబర్ ఆదేశాల మేరకు భవన ఇతర నిర్మాణ కార్మికుల కొరకు జిల్లాలోని రెవెన్యూ డివిజన్లో పరిధిలో పది రోజులపాటు అనగా తేదీ 24 11 2025 నుండి 3 12 2025 వరకు అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి భవన ఇతర నిర్మాణ కార్మికుల కొరకు పథకాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. వీటి అవగాహన సదస్సులలో భవన ఇతర నిర్మాణ కార్మికుల రిజిస్ట్రేషన్ రెన్యువల్ ఫిర్యాదుల స్వీకరణ చేపట్టడం జరుగుతుంది కావున జిల్లాలోని భవన ఇతర నిర్మాణ కార్మికులందరూ వీటి అవగాహన సదస్సు కొరకై సంబంధించిన సహాయ కార్మిక అధికారి జగిత్యాల 9492555257 మెట్పల్లి 949255249 నెంబర్లను సంప్రదించి సదస్సును విజయవంతం చేయగలరని జగిత్యాల సహాయ కార్మిక కమిషనర్ ఓ ప్రకటనలో కోరారు

## నేషనల్ మిల్స్ కం మెటీరియల్ స్కాలర్షిప్ పరీక్షలు ఎన్ఎంఎంఎస్ 2025- 26

జగిత్యాల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి) జిల్లాలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఏది 25 1125న జిల్లాలోని ఆరు పరీక్షా కేంద్రాలలో నిర్వహిస్తున్న ఎన్ఎంఎంఎస్ పరీక్షలకు 1474 మంది విద్యార్థులు హాజరవుతున్నారు ఎట్టి పరీక్షల నిర్వహణ జగిత్యాలలో 3 కోరుట్లలో రెండు మెట్పల్లిలో ఒకటి కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని పరీక్షరాస విద్యార్థులు ఉదయం 9 గంటల లోపు తప్పనిసరిగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాల్సిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి కె రాములు తెలియజేశారు

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల అందజేత...

### ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి నవంబర్ 22 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గల రైతు వేదికలో ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన 29 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోటాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను శనివారం అందజేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎవరైనా డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పారదర్శకంగా జరిగేలా అధికారులు చూడాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# ఆకట్టుకుంటున్న నవచేతన పుస్తక ప్రదర్శన



హనుమకొండ, నవంబర్ 22 (వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ మేన్ రోడ్ అశోక కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన నవచేతన (విశాలాంధ్ర) పుస్తక ప్రదర్శన పలువురిని విశేషంగా ఆకర్షిస్తున్నది. ఈ నెల 5న ప్రారంభమైన ఈ పుస్తక ప్రదర్శన నిర్విరామంగా పాఠకుల ఆదరణతో కొనసాగుతున్నది. గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ పుస్తక ప్రదర్శన ప్రముఖ రచయితల పుస్తకాలు ప్రదర్శనకు పెట్టారు. వరంగల్ మహానగరంలోని పలువురు రచయితలు, మేధావులు, విద్యార్థులు, వివిధ విద్యా సంస్థల ప్రతినిధులు సందర్శించి పుస్తకాలను విరివిగా కొనుగోలు చేస్తున్నారు. ఈ సందర్భంగా నవచేతన హనుమకొండ బుక్ హౌస్ మేనేజర్ ఎర్ర నాగరాజు మాట్లాడుతూ ఈ పుస్తక ప్రదర్శన ఈ నెలాఖరు వరకూ కొనసాగుతుందని తెలిపారు. ఈ పుస్తక ప్రదర్శనలో ప్రముఖ ప్రచురణ సంస్థల, కవులు, రచయితల పుస్తకాలు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ పుస్తక ప్రదర్శనలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రత్యేకంగా 10 నుండి 40 శాతం తగ్గింపు ధరలతో పుస్తకాలను విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గ్రంథాలయాలు, పాఠశాలలు, కళాశాలల వారు, పుస్తక ప్రియులు అందరూ ఈ పుస్తక ప్రదర్శనను సద్వినియోగము చేసుకోవాలని ఆయన కోరారు.

# 10వ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక దృష్టి సారించాలి

### -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 22(వుదయం జిల్లా ప్రతినిధి): 10వ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో 10వ తరగతి ఫలితాలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు నమోదు, యుడైస్, ఆధార్, అపార్ జారీ, పాఠశాలల్లో సౌకర్యాల కల్పన తదితర అంశాలపై మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, హెచ్ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత సంవత్సరం జిల్లా 93.55 శాతం ఫలితాలు సాధించామని, ఈ సంవత్సరం నూరు శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల ప్రగతిని మెరుగుపరచడానికి ప్రతి పాఠశాలలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ముఖ గుర్తింపు హాజరు ప్రస్తుతం 68.30 శాతం మాత్రమే ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల హాజరు తక్కువగా ఉంటే విద్యార్థుల హాజరు ఎలా పెరుగుతుందని అని ప్రశ్నించారు. విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు 62 శాతంగా ఉండటంతో, దీన్ని పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్లస్టర్ స్థాయి సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించి, వివరాలను తప్పనిసరిగా పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. గత నెల జరిగిన సమావేశంలో 32 పాఠశాలల్లో జీరో ఎన్‌రోల్మెంట్ ఉందని, ప్రస్తుతం వాటికి అదనంగా 7 పెరిగి 39 అయ్యాయని పేర్కొంటూ, తగ్గాల్సిన సంఖ్య పెరగడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన 943 పనులకు 634 పనులు పూర్తి అయ్యాయని, సంవత్సరన్నర కాలం గడిచినా ఇంకా ఎందుకు పెండింగ్ ఉన్నాయని సంబంధిత ఇంజినీరింగ్ అధికారుల దృష్టికి తెచ్చి నెల రోజుల్లో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనంగా ఏఐ లాబ్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ, ఘనంగా అభిషేకాలు, మహా అన్నదానం

### ఆలయ అభివృద్ధికి ఇరవై ఐదు వేలు అందించిన కావేరి ఎంటర్ప్రైజెస్ యజమాని జక్క అపర్ణ రవీందర్ దంపతులు





నర్సంపేట ,నవంబర్ 22 (వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మ శాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో 25 వ రజతోత్సవ మండల పూజలు ప్రారంభమైన నేపథ్యంలో తొమ్మిదో రోజు అయ్యప్పస్వామి మహాదివ్య పడిపూజ శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించినారు. దేవాలయ ప్రధానస్థల, భవన దాత దోమ కుంట్ల సుమతి సదానందం గురుస్వామి పడిపూజ దాతగా ఉండగా పుష్పాభిషేకం దాతగా కోగంటి జెసి రామారావు కూతురు కుమారుడు కృష్ణవేణి, వెంకటకృష్ణ, అన్నదాతలుగా బండారి అరవింద్, అక్షయ్, కోగంటి జయశ్రీ రామారావు, జూలూరి జ్యోతి రాజేంద్రప్రసాద్, ప్రతాపని కల్పన సంపత్ లు కుటుంబాల ఆధ్వర్యంలో జరిగాయి. తాంత్రిక పూజారి నంబూద్రి, దేవాలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా వేదమంత్రాలతో నర్సంపేట శ్రీ ధర్మ శాస్త దేవాలయ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా, అధ్యక్షుడు సైపా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా ఆధ్వర్యంలో దేవాలయంలో అయ్యప్పస్వామి పడిపూజను కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం గర్భగుడిలో సుప్రభాతంతో మొదలై గణపతిహోమం కార్యక్రమం, ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అయ్యప్పస్వామికి పడిపూజ, అష్టాభిషేకాలు కళాశాభిషేకాలు చేపట్టగా భక్తులు ఎంతగానో తరించిపోయారు. ఆలయ అభివృద్ధి కోసం కావేరి ఎంటర్ప్రైజెస్ యజమాని జక్కా అపర్ణ రవీందర్ దంపతులు 25 వేల ఆర్థిక సహాయాన్ని ఆలయ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ గుప్తా ట్రస్టు సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు, గురు స్వాములు, భజనబృందం, దేవాలయ అర్చకులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలతో హౌసింగ్ పీడీ బాధితురాలు ఇంటి నిర్మాణ పనులను పరిశీలన

ఖానాపురం, నవంబర్ 22 (వుదయం ప్రతినిధి): జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు మండలంలోని మంగళవారిపేట గ్రామపంచాయతీ పరిధిలోని నూతనంగా నిర్మాణం అవుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను హౌసింగ్ పీడీ గణపతి పరిశీలించారు. కలెక్టరుకు ఫిర్యాదు చేసిన బాధితురాలు ఇంటి నిర్మాణ పనులను పరిశీలించి బాధితురాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా హౌసింగ్ పీడి మాట్లాడుతూ గ్రామానికి చెందిన పోసాని రజితకుమార్ ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు రావడంలేదని కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు హౌసింగ్ పీడీ గ్రామానికి చేరుకొని బాధితురాలు ఇంటికి వెళ్లి ఎంక్వయిరీ చేయగా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన బాధితురాలు ఇంటి నిర్మాణ%శీ% పనులు ఇంకా ప్రారంభం కాలేదని సేమ్ పేరు మీద ఉన్న పోసాని రజితకొమరయ్య ఇంటి నిర్మాణం పనులు ప్రారంభమై సజ్జా లెవెల్ వరకు నిర్మాణం పనులు పూర్తి అయ్యాయని తెలుపుతూ, నిర్మాణం జరుగుతున్న లబ్ధిదారుల పేరు సేమ్ ఉండడంతో సజ్జా లెవెల్ బిల్లును కంప్యూటర్ల కొట్టే క్రమంలో అధికారుల తప్పిదంతో ఇల్లు నిర్మించుకొని పోసాని రజితకుమార్ పేరు మీద బిల్లు కొట్టడంతో నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు బిల్లు రాకపోవడంతో సంబంధిత అధికారులను అసలు లబ్ధిదారులు అడగడంతో బ్యాంకు అకౌంట్ కు కొట్టేశామని తెలిపినట్లు పీడీ తెలుపుతూ, నిర్మాణం జరగకుండా బిల్లు ఎలా వస్తుందని కలెక్టర్కు ఫిర్యాదు చేసిన లబ్ధిదారులను హౌసింగ్ పీడీ ప్రశ్నించారు. నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారునికి బిల్లు మంజూరయ్యే విధంగా నివేదికలు తయారుచేసి సంబంధిత అధికారులకు పంపించాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తూ, ఇలాంటి తప్పిదాలు మండల వ్యాప్తంగా ఎక్కడ మరల జరగకుండా చూడాలని హౌసింగ్ ఎఈని పంచాయ

# చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ పంట కాలువల భూసేకరణ పై సమీక్ష



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 22(వుదయం జిల్లా ప్రతినిధి): చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పంట కాలువలకు భూసేకరణ, ఎంజాయ్‌మెంట్ సర్వే ప్రగతిపై శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, మెగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంట కాలువలు నిర్మాణానికి ఎంత భూమి అవసరం ఉంది, ఎంత మంది రైతుల భూములు కోల్పోతున్నారు, ఎన్ని ఎకరాలు అవసరం అవుతుందనే అంశాలపై సమగ్రంగా వివరించారు. ప్రాజెక్టు ప్రగతిపై ప్రతి వారం సమీక్ష ఉంటుందని గత వారం సమీక్షలో చేసిన సూచనల మేరకు, ఈ వారం వరకు సాధించిన పురోగతిని సమీక్షించారు. సర్వేలో ప్రభావిత గ్రామాలు, సర్వే నంబర్లు, రైతుల వారీగా భూ వివరాలు, పంటల సాగుపై స్పష్టమైన అవగహన కలిగి ఉండాలని సూచించారు. పంట కాలువల నిర్మాణానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా వేగంగా సాగేందుకు, అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎస్డీసి రమేష్, ఇరిగేషన్, మహదేవపూర్, కాటారం, మల్హర్, మహా ముత్తారం మండలాల తహసీల్దార్లు, మెగా కంపెనీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాత రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు నిర్వహించడం బీసీలకు ద్రోహం చేయడమే

### -ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి.





నర్సంపేట నవంబర్ 22 (వుదయం ప్రతినిధి):బీసీల జనాభా కనుగుణంగా చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించకుండా కపట ప్రేమ ప్రకటిస్తూ రాజకీయాల కోసం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని వాడుకుంటున్నారని ఈ క్రమంలో పాత పద్ధతిలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం బీసీ సమాజాన్ని మోసం చేయడమేనని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం కామ్రేడ్ కుసుంబా బాబురావు అధ్యక్షతన వరంగల్ ఓంకార్ భవన్ లో నిర్వహించినారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గాధగోని రవి మాట్లాడుతూ రాష్ట్రంలో జనాభా లెక్కల ప్రకారం 56% ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని గొప్పగా ప్రచార ఆర్భాటం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందుకు విరుద్ధంగా పాత పద్ధతిలోనే స్థానిక సంస్థల ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం బీసీలకు ద్రోహం చేయడమేనని అన్నారు. రాజకీయ లబ్ధి కోసం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ముందుకు తెచ్చి ఆచరణలో అమలు కాకుండా అన్ని అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, నర్రా ప్రతాప్, మంద రవి, కన్నం వెంకన్న వంగల రాగసుధా, నాగెల్లి కొమురయ్య, మాలోత్ సాగర్, కనకం సంధ్య, సుంచు జగదీశ్వర్, ముక్కెర రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం 150 సంవత్సరాల మహోత్సవం నిర్వహించిన బిజెపి

### -ముఖ్య అతిథులుగా మాజీ శాసన సభ్యులు, జాతీయ నాయకులు మార్తినేని ధర్మారావు.



నర్సంపేట నవంబర్ 22 (వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణ కేంద్రంలోని వరంగల్ రోడ్ చౌరస్తా వద్ద మన తల్లి భూమి గౌరవాన్ని ప్రతిధ్వనించే వందేమాతరం జాతీయ గీతం 150 వ సంవత్సరం సందర్భంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బన్నా ప్రభాకర్ అధ్యక్షతన, భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా౹౹ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ కుటుంబ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి వందే మాతర గేయం ఆలపించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ధర్మారావు, రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఆనాడు స్వతంత్ర ఉద్యమం కోసం జాతిని జాగృతం చేయడానికి ఉద్భవించిన వందేమాతర గీతం ఎంతో మందిని ఉత్తేజ పరిచి యువతలో దేశభక్తి నింపి తెల్లవాడిని తరిమి కొట్టి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ప్రతి వ్యక్తిలో దేశభక్తి నిండి ఉండాలని ఎక్కడున్నా దేశం కోసం భారత సంస్కృతిని కాపడం కోసం భారత ఖ్యాతిని ప్రపంచ నలుమూలల వ్యాపింప చేయడం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.

# మహిళల్ని కోటీశ్వరుల్ని చేయడమే లక్ష్యం

- కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ
- మహిళా ఉన్నతే.. సమాజ ప్రగతి
- దేశ పురోగతి - టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు



వర్ధన్నపేట నవంబర్ 22 (వుదయం ప్రతినిధి):నియోజకవర్గం లోనిపర్వతగిరి,ఐనవోలు,వర్ధన్నపేట హాసన్ పర్తి మండలాల మండల సమాఖ్య సంఘాలకు ఇందిరమ్మ మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట రాం రెడ్డి తో కలిసి మహిళలకు చీరలును తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ లో ఉన్న మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, పెట్రోల్ బంకులు, %ు+ూ=ుజ%కు 1,000 బస్సులు మహిళా స్వయం సహాయక బృందాలకు కేటాయించడం జరిగిందని,ఇందిరమ్మ ఇళ్లు మహిళల పేరుతోనే, రాజకీయంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని,ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని మహిళల పేరు మీదుగానే ఇస్తున్నామని ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సత్య శారద (%ఞూా%), జాయింట్ కలెక్టర్ సంధ్య రాణి,మహిళ సంఘాలు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వయంభు మల్దకల్ తిమ్మప్ప స్వామి వారి బ్రోచర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



గద్వాల నవంబర్ 22 (వుదయం ప్రతినిధి): గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం కేంద్రంలోని శ్రీ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర (తిమ్మప్ప స్వామి) బ్రోచర్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా త్వరలో జరగబోయే జాతర బ్రోచర్ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వ్యవస్థాపక చైర్మన్ ప్రహల్లాద రావు మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి మధుసూదన్ రెడ్డి సీతారాం రెడ్డి, నాయకులు వెంకటన్న, నర్సింహులు నరేందర్,సవారన్న నాగేంద్ర యాదవ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ సీ సీ ఈ డే నిర్వహించిన అంగన్వాడి కేంద్రం టీచర్ నల్ల భారతి



నర్సంపేట నవంబర్ 22 (వుదయం ప్రతినిధి):నర్సంపేట పట్టణం లోని నర్సంపేట-4 అంగన్వాడీ కేంద్రం లో స్థానిక అంగన్వాడీ టీచర్ నల్లా భారతి ఆధ్వర్యంలో ఈ సి సి ఈ డే నిర్వహించడం జరిగింది. ప్రీ స్కూల్ కార్యక్రమాలలో భాగం గా అంగన్వాడీ కేంద్రం లో ఈ సి సి ఈ డే నిర్వహించి ప్రీ స్కూల్ కార్యక్రమాల పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భం గా నల్లా భారతి మాట్లాడుతూ ఉదయం 9 గంటలనుండి సాయంత్రం 4 గంటలవరకు ఆట పాటల ద్వారా అంగన్వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య ను అందిస్తున్నామని, అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ గౌసియా, ఆయా సునీత, ప్రీ స్కూల్ పిల్లల పేరెంట్స్ శ్రీకళ,కవిత,శ్రీలత, అనూష, స్పందన, మానస, సుష్మిత, ఆసిఫా, సాజియా, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# సగరులు అన్ని రంగాల్లో ఎదగాలి

### -జిల్లా అధ్యక్షుడు దుంపల సమ్మయ్య



పెద్దవంగర, నవంబర్ 22(వుదయం ప్రతినిధి):రాష్ట్రంలోని సగరులు అన్ని రంగాల్లో ఎదగాలని మహబూబాబాద్ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు దుంపల సమ్మయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాబోయే రోజుల్లో సగర కులస్తులు ఆర్థిక, రాజకీయంగా రాణించాలన్నారు. తెలంగాణ బీసీ జేఏసీ కో చైర్మన్ గా ఎన్నికైన రాష్ట్ర సగర సంఘం అధ్యక్షుడు డాక్టర్ శేఖర్ సగర, ఇండియన్ జర్నలిస్టు యూనియన్ కోశాధికారిగా ఆస్కని మారుతి సగర ఎన్నిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తంచేశారు.

# కరపత్రాలు ఆవిష్కరణ

.పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వీరన్న



పెద్దవంగర, నవంబర్ 22 (వుదయం ప్రతినిధి): పథకాలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఈనెల 24న కలెక్టరేట్ ముట్టడి కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు పూర్తి కావొస్తున్న రాష్ట్రంలోని పేద ప్రజల బతుకులు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం పత్తి రైతులు అరిగోస పడుతూన్నారని, కొనుగోళ్లలో షరతులు విధించడంతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఇంకా పూర్తి కాలేదన్నారు. ఆడబిడ్డలకు 2500, వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్లు పెంపు, జీవన భృతి, నిరుద్యోగ భృతి, రైతులకు బోనస్ వంటి పథకాలు అమలుకు నోచుకోలేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆరు గ్యారంటీ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంయుక్త మండలాల కార్యదర్శి చింత నవీన్, నాయకులు సంతోష్, ఎల్లయ్య, కుమారస్వామి, మల్లయ్య, భిక్షం, అబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ విజ్ఞాన్ పబ్లికేషన్ ఐదో తరగతి గురుకుల పుస్తకం విడుదల



అలంపూర్ నవంబర్ 22 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండల కేంద్రంలోని విజయ్ విజ్ఞాన్ పబ్లికేషన్ వారి ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష నూతన పుస్తకం ను విడుదల చేయడం జరిగిందని యూత్ కాంగ్రెస్ మానవపాడు మండల అధ్యక్షుడు కాశపోగు శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా రచయిత అజయ్ ను ఘనంగా శాలువాతో సన్మానం చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో కే రవి, యు అనిల్, ఎం రాజేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.